

# భారతీయ సంస్కృతి వైభవం..... ఈ రక్షాబంధన్ - అక్క చెల్లెళ్లకే కాదు సమాజానికి రక్షణగా నిలబడాలి.!

## -రక్షాబంధన్ ఒక కుటుంబ పండుగ మాత్రమే కాదు సామాజిక బాధ్యతను గుర్తుచేసే స్ఫూర్తిదాయకమైన పర్వదినం.!

హయత్ నగర్ మన వార్త మిర్రర్ ప్రతినిధి

భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగ వెనుక ఒక గొప్ప జీవన సందేశం ఇమిడి ఉంటుంది అన్నారు భారతీయ చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్ మనదేశంలో ఆచారాలు, సాంప్రదాయాలు ప్రతిబింబిస్తాయి మనిషి జీవితాన్ని విలువలు, బాధ్యతలు, మాననియాలతో అనుసంధానించే పవిత్ర సందర్భాలు మన పండుగలు అలాంటి మహోన్నతమైన పర్వదినాల్లో రక్షాబంధన్ ఒకటి అన్నారు. శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పర్వదినం అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు మధ్య ప్రేమ ఆప్యాయత విశ్వాసం పరంపర రక్షణకు ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు

## నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ మరొకరికి అండగా నిలవాలి- డాక్టర్ రమేష్ సాగర్

రక్షాబంధన్ అన్నా చెల్లెలకి అక్క తమ్ముడి అనుబంధమే కాదు సమాజానికి రక్షణగా నిలబడాలి,"రక్ష అంటే కాపాడడం" బంధం అంటే రక్షాబంధన్" అనేది రక్షణతో కూడిన పవిత్ర బంధం అయితే ఈ రక్షణ భావనను కేవలం అన్నాచెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల సంబంధానికి పరిమితం చేయాల్సిన అవసరం లేదు అని అన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు మరొకరికి అండగా నిలవాలి, "బలహీనులను కాపాడాలి" ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలి" స్త్రీలకు గౌరవం" భద్రత కల్పించాలి" వృద్ధులకు ఆదరణ ఇవ్వాలి" పిల్లలకు సంరక్షణ అందించాలి" ప్రకృతిని కాపాడాలి" దేశాన్ని ప్రేమించాలి" సమాజ శ్రేయస్ కోసం మన వంతు బాధ్యత గా నిర్వహించాలి, ఈ విస్తృతమైన అర్థంలో చూసినప్పుడు రక్షాబంధన్ ఒక కుటుంబ పండుగ మాత్రమే కాదు సామాజిక బాధ్యతను గుర్తుచేసే స్ఫూర్తిదాయకమైన పర్వదినం, భారతీయ రక్షాబంధన్ కి అనేక చరిత్ర, పౌరాణిక సంస్కృతిక నేపథ్యాలు ఉన్నాయి అన్నారురక్షాబంధన్ కార్యక్రమంలో వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాహకులు శివానంద్ సాగర్, విద్యార్థులు భువన్ వాసుదేవ్, యువన్ వాసుదేవ్, చిన్నారి తనిక్ష పాల్గొన్నారు.





ఘనంగా రక్షాబంధన్

ఒకటో వార్డ్ సభ్యుడు,

మహ్మదాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్ నివాసం లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

# ప్రముఖ యూ ట్యూబ్ ఛానల్ బ్యాక్ టూ టెంపుల్స్ అధినేత బద్దుల కృష్ణ సాయి యాదవ్ నివాసం లో రాఖీ కడుతున్న ఆయన సోదరి ఆవుల మౌనిక రాజ్ యాదవ్



# రష్యాలో డ్రోన్ దాడి.. భారత వైద్య విద్యార్థికి గాయాలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో, రష్యాలోని ఉఫా నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక భారతీయ విద్యార్థి గాయపడ్డారు. ప్రస్తుతం బాధితుడు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని మాస్కోలోని భారత రాయబార కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఉఫాలోని బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్న ఈ విద్యార్థిపై డ్రోన్ దాడి జరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) తక్షణమే స్పందించింది. గాయపడిన విద్యార్థితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సదరు విద్యార్థికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచారు. గత మూడు రోజులుగా రష్యా భూభాగంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులను తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో, మాస్కోకు సుమారు 1,200 కిలోమీటర్ల దూరంలో ఉన్న కీలక పారిశ్రామిక నగరం ఉఫా లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. ఇక్కడి చమురు శుద్ధి కర్మాగారంపై సైతం దాడులు జరిగినట్లు వార్తలు వెలువడుతున్నాయి.

# కొత్త పార్టీ పెడుతున్నా..

మాజీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి తన రాజకీయ పునః ప్రవేశంపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించారు. వైసీపీలోకి తిరిగి వెళ్తారంటూ జోరుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెడుతూ, సొంతంగా కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తన కొత్త పార్టీకి శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాలనే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయసాయి రెడ్డి వివరించారు. ప్రజల పక్షాన బలమైన గొంతుకను వినిపించేందుకే కొత్త పార్టీ పెడుతున్నానని స్పష్టం చేశారు. పార్టీకి సంబంధించిన పూర్తి వివరాలు, భవిష్యత్ కార్యాచరణను ఈ నెలలోనే విజయవాడలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడిస్తానని తెలిపారు. దేశం ఎల్‌నినో ప్రభావం లేకుండా సుభిక్షంగా ఉండాలని కూడా స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. గతేడాది తన రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, కొన్ని నెలలకే ఆయన తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రాజకీయాల్లోకి తిరిగి వస్తానని, సొంతంగా ఒక మీడియా సంస్థను కూడా ప్రారంభిస్తానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ పలు జాతీయ, రాష్ట్ర అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఆయన తిరిగి వైసీపీ గూటికి చేరతారనే ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే ఆయన స్పందిస్తూ.. తనది స్వతంత్ర భావజాలమని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా నిర్ణయం తీసుకుంటానని ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే 'భారత్ జన వికాస్' పేరుతో ఆయన పార్టీ పెట్టబోతున్నారంటూ సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా తిరుమలలో ఆయన చేసిన ప్రకటనతో ఈ ఊహాగానాలకు తెరపడింది. త్వరలోనే సొంత జెండాతో ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఖాయమైంది.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సత్తా చాటాలి

కాంగ్రెస్ సిద్ధంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిష్టానం ముఖ్యమంత్రులకు మాట్లాడే అవకాశం ఇవ్వగా, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యూహాలు, జాతీయ స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్ వంటి కీలకమైన రాష్ట్రాల్లో ప్రచారం నిర్వహించేందుకు తెలంగాణకు చెందిన ముఖ్య నాయకులు, పీసీసీ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారన్నారు. అధిష్టానం ఆదేశిస్తే.. పార్టీ విజయంలో కీలక భూమిక పోషించే ప్రచారం కోసం అక్కడే మకాం వేసి పూర్తిస్థాయిలో పనిచేస్తారని సీఎం తెలిపారు. తెలంగాణలో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలను ఆయా రాష్ట్రాల ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచారాన్ని రూపొందిస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయంలో చందాల చోరీ వంటి విషయాల్లో బీజేపీ తీరును క్షేత్రస్థాయిలో ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయం యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు, సమరశీల పోరాటాలు చేపడుతున్నామని వివరించారు. భవిష్యత్ ఎన్నికల్లో యువతే కీలకపాత్ర పోషించనున్నందున, వారి సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

## సుస్మితా కీలక వ్యాఖ్యలు.. రేవూరిని గెలిపించగలరా?

వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు కావాలని ఆనాడు మొదట కోరింది కొండా దంపతులేనని గుర్తుచేసిన ఆమె, కొండా మురళిని ఎమ్మెల్సీ చేస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు పరకాల ప్రజలకు రేవూరి ప్రకాష్ రెడ్డి ఎవరికీ తెలియదని, కొండా మురళి స్వయంగా రంగంలోకి దిగి ప్రచారం చేయడం వల్లే ఆయన విజయం సాధించారని స్పష్టం చేశారు. తమకు కాంగ్రెస్ అధిష్టానం అంటే అత్యంత గౌరవం ఉందని, అయితే తమ కుటుంబం ఎవరికీ ఊడిగం చేసే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు. రాబోయే రోజుల్లో పరకాల నియోజకవర్గం నుంచి తాను పోటీ చేసి తీరుతానని, పరకాల గడ్డ తనదేనని కొండా సుస్మితా అత్యంత ధీమాతో ప్రకటించారు.

# తెలంగాణలోని ప్రతి ఆడపడుచుకు రక్షణగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్




వార్త మిర్రర్ ఆగస్టు 28/ శంకర్‌పల్లి: దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అరాచకాల నేపథ్యంలో, తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డ సంరక్షణకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వేళలా అండగా నిలబడుతుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ తెలిపారు. శుక్రవారం రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డిని వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టడం జరిగిందని, ఆ సందర్భంగా ఆయన చూపిన ప్రేమాదరణ, సోదర భావం ప్రతి తెలంగాణ ఆడపడుచు గర్వించదగ్గదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఘనత సిఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడే తనలాంటి ఎందరో సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు పొందడం జరిగిందని, అంతేకాకుండా మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ ని వారి నివాసంలో కలిసి రాఖీ కట్టి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని మహిళలందరి తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తనకు సహకరించి దీవెనలు అందించిన పెద్దలకు, ఈ కార్యక్రమ మొదటి నుంచి చివరి వరకు తమకు సంపూర్ణ సహకారం అందించి, వెన్నుతట్టి నడిపంచిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ శుభ సందర్భాన్ని జిల్లాలోని ప్రతి మహిళకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.

# శ్రావణ మాసం రాఖీ పౌర్ణిమ సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

## తులసి దళాభిషేకం. అమ్మ వారికి పూల అలంకరణ అమ్మ వారి నిజరూప దర్శనం, ముడుపు సమర్పణ



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 28

జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం రాఖీ పౌర్ణమి శుక్రవారం, పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, తులసి దళాభి షేకం లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం సందర్భంగా కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, సహ కార్యదర్శి భారతాల సాగర్- గీత, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, కావ్య శ్రీ, ప్రియాంక, సుశీల, గంగమ్మ, జమున, శోభ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# 20 కిలోల గంజాయి పట్టివేత..

## ఫ్రాంక్స్ కారు,3 మొబైల్ ఫోన్లు సీజ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 28చౌటుప్పల్ సబ్‌స్టేషన్ వద్ద పోలీసులు గురువారం జరిపిన వాహనాల తనిఖీల్లో 20.360 కిలోల గంజాయి పట్టుబడింది. అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.?చౌటుప్పల్ డి.ఎస్.పి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్,ఈగల్ ఫోర్స్ సహకారంతో ఎస్ఐ ఎస్.కృష్ణమాల్ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.విశ్వసనీయ సమాచారంతో అనుమానాస్పదంగా వచ్చిన ఒడిశా రిజిస్ట్రేషన్ (ఠాణ02ఞూ897) గల ఫ్రాంక్స్ కారును తనిఖీ చేయగా,డిక్కీలో బ్రౌన్ టేపుతో చుట్టిన 20 ప్యాకెట్లలో 20.360 కిలోల గంజాయి లభించింది. దీంతో గంజాయితో పాటు కారు,3 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.?ఈ కేసులో ఒడిశాలోని కేంద్రపారా జిల్లా రాజ్‌నగర్‌కు చెందిన త్రిలోచన్ సామంత్రా (30), సాగర్‌బాల్ (23)లను అరెస్ట్ చేశారు. ఒడిశాలో తక్కువ ధరకు కొనుగోలు చేసి తెలంగాణలో అధిక ధరకు విక్రయించేందుకు,రూ.50,000 కమిషన్ ఆశతో వీరు రవాణా చేస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైంది.ఈ అక్రమ రవాణాలో ప్రమేయం ఉన్న మిగతా నిందితులపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని,అరెస్ట్ చేసిన ఇద్దరిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# చిన్నకొండూరు దేపోని చెరువు పరిధిలో విచక్షణారహితంగా చెట్లు తొలగింపు..

## లక్షల విలువైన ప్రజా ఆస్తిపై ఆరోపణలు.. వివరాలు సేకరించిన విలేకరికి బెదిరింపులు






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 28ఒకవైపు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం "చెట్లు నాటండి.. పచ్చదనాన్ని పెంచండి" అని విస్తృతంగా ప్రచారం చేస్తుంటే,మరోవైపు చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు దేపోని చెరువు పరిధిలో విచక్షణారహితంగా చెట్లను నరికివేస్తుండటం తీవ్ర



వివాదాస్పదమవుతోంది. పంచాయతీ తీర్మానం ఉందనే పేరుతో సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే రూ.లక్షల విలువైన చెట్లను తొలగించి ప్రజా ఆస్తిని దుర్వినియోగం చేశారనే ఆరోపణలు గ్రామస్తులు,పశుపోషకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. నరికిన కలపను ఎక్కడికి తరలించారు.ఎంత విలువైన ఆస్తి చేతులు మారింది. అనే అంశాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పంచనామా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.కాగా ఈ ఘటనపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించేందుకు ప్రయత్నించిన విలేకరికి ఫోన్‌లో బెదిరింపులు రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. మునుగోడు ఎమ్మెల్యే ఈ వ్యవహారంపై స్పందించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని,మిగిలి ఉన్న చెట్లనైనా రక్షించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సౌదీలో తెలంగాణ వాసుల రాఖీ పూర్ణిమ వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 28 సౌదీ అరేబియాలో గల్ఫ్ బాట పట్టిన తెలంగాణ అన్నదమ్ములు అక్కచెల్లెళ్లకు దూరం ఉండి ప్రతి పండుగకు ఫ్యామిలీకి దూరంగా ఉండి రాఖీ పండగ రోజున కన్నీళ్లు దిగమింగుకొని అందరూ సౌదీ మిత్రులు కలిసి రాఖీ రాఖీ పండగ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమశీ లో కచ్చకాయల మోహన్, స్వామి, రాజు, ఆకుల ఆది రెడ్డి, లింగం, చారి బాలరాజు యాదవ్, లక్ష్మణ్, రాములు, చెన్నం శెట్టి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, దేవదాస్, ప్రవీణ్ రెడ్డి, సదాశివలు పాల్గొన్నారు.**




# తక్కువ ధరకే నాణ్యమైన బోల్ట్ ఇట్ ఇంజిన్ ఆయిల్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 28 ...ఈవీ జాజ్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బోల్ట్ ఇట్ ఎక్స్‌ప్రెస్' ఇంజిన్ ఆయిల్‌ను హైదరాబాద్ సంస్థ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. టీపీసీసీ జాయింట్ కన్వీనర్ రేగులపాటి రమ్యారావు, సంస్థ ఛైర్మన్ అనుకుల్ అగర్వాల్, రూపేష్ షా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజన్ శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ధరకే నాణ్యమైన ఇంజిన్ ఆయిల్ అందుబాటులోకి రావడం నగర వాహనదారులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. ఇప్పటికే వినియోగదారుల్లో మంచి గుర్తింపు పొందిన ఈవీ జాజ్ మొబిలిటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బోల్ట్ ఇట్ సూపర్ యాప్' ఎంతోమందికి ఉపయోగపడుతోందని తెలిపారు. వినియోగదారులకు మెకానికులకు అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా సంస్థ యజమానులకు రమ్యా రావు అభినందనలు తెలిపారు.



# కల్వకుర్తిలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

## - ఫీజుల బకాయిలపై బీజేవైఎం నిరసన

కల్వకుర్తి ఆగస్టు 28 వార్త మిర్రర్ ప్రతినిధి:- విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గుండె గణేష్ పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ధన్నోజు నరేష్‌చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల రూరల్ బీజేవైఎం అధ్యక్షుడు శివసేన, ఎస్సీ మోర్చా జిల్లా నాయకుడు పానుగంటి శివ, బీజేవైఎం జిల్లా నాయకులు లస్కర్ శివాజీ, బల్మూరి ప్రశాంత్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అరవింద్, చింటూ, అరవింద్‌రెడ్డి, ఆనంద్, నవీన్, జగదీష్, లక్ష్మీనరసింహ, సాయి పాల్గొన్నారు.




# తంగడపల్లి, దామేర గ్రామాల్లో అభివృద్ధి పనుల పరిశీలన..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 28చౌటుప్పల్ మండలం వివిధ గ్రామాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎన్. శోభారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు.అనంతరం దామేర గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. దామేర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతితో పాటు నిరుపేదల గుడిసెలను పరిశీలించినట్లు శోభారాణి తెలిపారు. వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మిగిలి ఉన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఉన్నతాధికారుల అనుమతులు తీసుకుని త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు.అనంతరం చౌటుప్పల్, రామన్నపేట, నారాయణపురం మండలాల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.పనుల్లో అలసత్వం వహించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీడీవో శ్రీరాములు, నారాయణపురం, చౌటుప్పల్ ఎంపీడీవో కె. ప్రమోద్‌కుమార్‌తో పాటు ఎంపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఏపీవోలు, ఏపీఎంలు, ఉపాధి హామీ పథకం, సెర్ప్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కిష్టంపేట లో ఘనంగా రక్షాబందన్ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 28

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట మార్కండేయ మందిరం లో పద్మశాలి సేవా సంఘం, ఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది కేవలం అన్నా చెల్లెల్ల బంధం మాత్రమే కాదని సమాజం లోని ప్రతి ఒక్కరిని సోదరాభావం తో రక్షించుకునే పవిత్రమైన బాధ్యత అని, అలాగే మన హిందు మతంను దుష్టశక్తుల బారి నుండి కాపాడుకునే బాధ్యత ప్రతి హిందువు పై ఉందని గుర్తు అన్నారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి బంధువులు, స్వయశీసేవకులు, గ్రామ ప్రజలు, అర్చకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్మారావుకు రాఖీ కట్టిన మహిళా నాయకురాలు స్టాలీన్ కృష్ణవేణి.



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 28 : బిఆర్ఎస్ సికింద్రాబాద్ మహిళా ఇంచార్జి స్టాలీన్ కృష్ణవేణి శుక్రవారం రాఖీ పౌర్ణమిని పురష్కరించుకుని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. తను సొంతగా పద్మారావు ఫోటోతో తయారు చేసిన రాఖీని పద్మారావుకు కట్టి తన సోదర భావాన్ని చాటారు. ఆయనకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మారావు కృష్ణవేణిని ప్రత్యేకంగా అభినందించి ఆశీస్సులు అందజేశారు.




# బాలికల అభివృద్ధి, భద్రతకు ప్రభుత్వాలు సహకరించాలి: ఎస్ఎఫ్ఐ

దేవరకొండ ఆగస్టు 28 వార్త మిర్రర్:ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన బాలికల వసతిగృహంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ, "ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం" అనే నినాదంతో బాలికల విద్య, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. బాలికల అభివృద్ధి, భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సహకరించాలని, విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.అదేవిధంగా బాలికలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంటారని అన్నారు. వివక్షత లేని సమాజం కోసం సమానత్వం నెలకొల్పాలని అన్నారు. విద్యార్థులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు ఏన్నుపోతుల పరమేష్,ఎడ్ల చలపతి, అనూష, సరస్వతి, మంజుల,స్వాతిఅనురాధ తదితరులు పాల్గొన్నారు.



# చెన్నై నుంచి వచ్చి సోదరుడికి రాఖీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 28: రక్షాబంధన్ సందర్భంగా బీజేపీ నాయకుడు మల్లికంటి వీరన్నకు ఆయన సోదరి ఉపేంద్ర ప్రత్యేకంగా రాఖీ కట్టి ఆశీర్వదించారు. ప్రతి ఏడాది మాదిరిగానే చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఉపేంద్ర తన సోదరుడికి రాఖీ కట్టి సోదరాభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వీరన్న సోదరికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆమె ఆశీర్వాదాలు స్వీకరించారు. రక్షాబంధన్ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు.



# ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

వార్తమిర్రర్,జగిత్యాల ఆగస్టు 28:

అన్న చెల్లెల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేడుకలు పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు సోదరీ మణులు సుదూర ప్రాంతాల నుండి తరలి రావడంతో పట్టణం, గ్రామం లోని అన్ని వార్డులు, కాలనీలలో తోబుట్టువుల కోలాహలంతో సందడిగా మారాయి. కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. రక్షాబంధన్ వేడుకలతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.

# ముఖ్యమంత్రి రేవంత్ కు రాఖీ కట్టిన ఓబీసీ సెల్ కన్వీనర్ ధనలక్ష్మి

**అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ బంధానికి ప్రత్యేక సందేశం**

**తెలంగాణ అక్కాచెల్లెళ్లకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ధనలక్ష్మి**

**ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీక రాఖీ: ధనలక్ష్మి**

**సీఎం స్వగృహంలో రాఖీ కట్టి ఆశీర్వాదాలు తీసుకున్న ఓబీసీ సెల్ కన్వీనర్**



దేవరకొండ ఆగస్టు 28 వార్త మిర్రర్::రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్



కన్వీనర్ జూలూరి ధనలక్ష్మి హైదరాబాద్ ముఖ్యమంత్రి స్వగృహంలో రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారిని కలుసుకుని ఆశీర్వాదాలు తీసుకున్న ధనలక్ష్మి.. రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు."అన్నా--చెల్లెళ్ల అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే ప్రేమగా, ఆత్మీయంగా, ఆనందంగా కొనసాగాలి" అని ఆకాంక్షించారు.రాజకీయ భేదాలకు అతీతంగా కుటుంబ బంధాలను గుర్తుచేసే రాఖీ పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కలయిక అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రత్యేక సందేశాన్ని అందించింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అక్క చెల్లెలకు శుభాకాంక్షలు తెలియజేశారు..

# మెకానిక్‌లకు అండగా 'బోల్ట్ ఇట్ పార్ట్‌నర్' యాప్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 28: ద్విచక్ర వాహనాల మెకానిక్‌లు, గ్యారేజీల అభివృద్ధి లక్ష్యంగా 'బోల్ట్ ఇట్ పార్ట్‌నర్' పేరుతో ప్రత్యేక డిజిటల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. మెకానిక్‌లకు మరిన్ని సర్వీసు అవకాశాలు, నాణ్యమైన స్పేర్ పార్ట్స్, అదనపు ఆదాయ మార్గాలు, ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడమే ఈ వేదిక ప్రధాన ఉద్దేశమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ యాప్ ద్వారా వినియోగదారులు బుక్ చేసుకునే ద్విచక్ర వాహనాల సర్వీసులను బోల్ట్ ఇట్ పార్ట్‌నర్ మెకానిక్‌లకు అనుసంధానం చేస్తారు. దీంతో మెకానిక్‌లకు నేరుగా మరిన్ని సర్వీసు పనులు లభించే అవకాశం ఉంటుంది. అలాగే యాప్ ద్వారా అవసరమైన స్పేర్ పార్ట్స్‌ను ఆర్డర్ చేసుకునే సదుపాయం కల్పించారు. నాణ్యమైన అసలైన స్పేర్ పార్ట్స్‌ను పోటీ ధరలకు నేరుగా గ్యారేజీలకు అందించేలా వ్యవస్థను రూపొందించారు.బోల్ట్ ఇట్ సర్వీస్ ద్వారా వచ్చిన వాహనాలకు వినియోగించే అర్హత కలిగిన స్పేర్ పార్ట్స్‌పై మెకానిక్‌లకు కమీషన్ పొందే అవకాశం కూడా ఉంటుందని సంస్థ తెలిపింది. దీంతో సర్వీసు పనులతోపాటు అదనపు ఆదాయం పొందే అవకాశం కలుగుతుందని పేర్కొంది.ఆటోమొబైల్ రంగంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో మెకానిక్‌ల నైపుణ్యాలను ఆధునికీకరించేందుకు ఉచిత ఈవీ, బీఎస్6 శిక్షణను అందించనున్నట్లు తెలిపింది. శిక్షణ పొందిన మెకానిక్‌లకు భవిష్యత్తులో ఈవీ సర్వీసు బుకింగ్‌లను కూడా కేటాయించే అవకాశం ఉంటుందని పేర్కొంది.వినియోగదారులకు నమ్మకమైన వాహన సర్వీసు, నాణ్యమైన స్పేర్ పార్ట్స్ అందుబాటులోకి తీసుకురావడంతోపాటు



మెకానిక్‌లకు మరిన్ని పనులు, నైపుణ్యాభివృద్ధి, ఆదాయ అవకాశాలు కల్పించడమే 'బోల్ట్ ఇట్ పార్ట్‌నర్' లక్ష్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. 'ఎర్న్.. లెర్న్.. గ్రో' అనే లక్ష్యంతో మెకానిక్‌ల గ్యారేజీలను మరింత బలోపేతం చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు.

# అమెరికా హత్య కేసు నిందితుడికి ఎన్‌బీడబ్ల్యూ అమలు

....తార్నాకకు చెందిన నిఖిత హత్య కేసులో కీలక పరిణామం.. ఆగ్రాలో నిందితుడి అరెస్టు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 28: అమెరికాలోని మేరీల్యాండ్‌లో తార్నాకకు చెందిన నిఖిత గొడిశాల (27) హత్య కేసులో నిందితుడిగా ఉన్న అర్జున్ శర్మను లాలాగూడ పోలీసులు ఆగ్రాలో అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో లాలాగూడ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఆర్థిక మోసం కేసులోనూ అతడిపై చర్యలు చేపట్టారు. అమెరికా హత్య కేసుకు సంబంధించి ఢిల్లీ పటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ)ను పోలీసులు అమలు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. 2022లో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన నిఖితకు ఆమె సహోద్యోగి అర్జున్ శర్మతో పరిచయం ఏర్పడింది. 2024 వరకు ఇద్దరూ మేరీల్యాండ్‌లోని హాలెథోర్ప్‌లో కలిసి ఉన్నారు. నిఖితకు ఉద్యోగం వచ్చిన అనంతరం ఉద్యోగం కోల్పోయానని చెప్పి అర్జున్, అతడి తల్లి రచనా శర్మ ఆమె నుంచి, కుటుంబ సభ్యుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నట్లు పోలీసులు ఆరోపించారు.అనంతరం అప్పు తీర్చే విషయమై మాట్లాడేందుకు నిఖితను కొలంబియాలోని తన నివాసానికి అర్జున్ పిలిచినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ ఆమెపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆరోపించారు. 2026 జనవరి 1న నిఖిత కనిపించడం లేదంటూ అమెరికా పోలీసులకు అర్జున్ తప్పుడు ఫిర్యాదు చేసి భారత్‌కు వచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పేర్కొన్నారు. అనంతరం నిఖిత ఫోన్ నంబర్, డెబిట్ కార్డును ఉపయోగించి ఆమె ఖాతా నుంచి తన ఖాతాకు నగదు బదిలీ చేసినట్లు పోలీసులు తెలిపారు.నిఖిత తండ్రి ఆనంద్ గొడిశాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏప్రిల్ 16న లాలాగూడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో నిందితుడి ఆచూకీని గుర్తించిన ప్రత్యేక బృందం అతడు ఆగ్రాలో తలదాచుకున్నట్లు గుర్తించింది. లాలాగూడ ఎస్.ఐ. సిహెచ్. విజయ్ నేతృత్వంలోని బృందం ఆగస్టు 24న ఆగ్రా పోలీసుల సహకారంతో అర్జున్ శర్మను అదుపులోకి తీసుకుంది.అదే రోజు సికింద్రాబాద్ జోన్ డీసీపీ ఎఫ్‌బీఐ, సీబీఐ/ఇంటర్‌పోల్ అధికారులతో




సమన్వయం చేయగా.. అమెరికా హత్య కేసుకు సంబంధించి పటియాలా హౌస్ కోర్టులో ఎన్‌బీడబ్ల్యూ పెండింగ్‌లో ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఆగస్టు 25న నిందితుడిని న్యూఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు ఆదేశాల మేరకు తీహార్ జైలుకు తరలించారు.ఆపరేషన్‌లో పాల్గొన్న ఎస్.ఐ . సిహెచ్ విజయ్, కానిస్టేబుల్ యు. సాయినాథ్, మహిళా కానిస్టేబుల్ ఎస్. షిరీషాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి తదితర ఉన్నతాధికారులు అభినందించినట్లు లాలగూడా ఇన్స్పెక్టర్ బి. రవి కిరణ్ పేర్కొన్నారు

# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే



సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీూజూ% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్టంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హెూటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్

నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మాములుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీూజూ% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ..